తోతాపురి మామిడి టన్ను రూ.12 వేలు

- ప్రభుత్వ మద్దతు ధర అమలుకు చర్యలు
- పర్యవేక్షించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: తోతాపురి మామిడి టన్నుకు మద్దతు ధరను రూ.12 వేలుగా ప్రభుత్వం ప్రకటించిందని, దీన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రాసెసింగ్ కంపెనీలకు మామిడి సరఫరాపై పర్యవేక్షించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి కలెక్టర్, జేసీ జి విద్యాధరితో కలసి తోతాపురి మామిడిని ప్రాసెసింగ్ కంపెనీలకు తరలింపులో భాగంగా కంపెనీల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తోతాపురి మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ మద్దతు ధర ప్రకటించిందని దీన్ని పూర్తి స్థాయిలో రైతులకు మేలు చేసేలా చేయడంలో జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, పోలీస్ శాఖల సమన్వయంతో ముందుకు వెళ్లడం ద్వారా సత్ఫలితాలు ఉంటాయన్నారు. ఇందుకు ప్రధానంగా ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లడంలో భాగంగా ఇతర రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక నుండి ప్రాసెసింగ్ కంపెనీలకు మామిడి సరఫరా కాకుండా చెక్ పోస్టల వద్ద నిఘా పెంచాలన్నారు. మండల స్థాయిలో తహశీల్దారు, వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖ అధికారి వారి పరిధిలోని ప్రాసెసింగ్ కంపెనీల వద్ద రోజుకు మూడు షిఫ్టలలో విధులు నిర్వర్తించేలా విఆర్ఓ, ఉద్యాన, వ్యవసాయ అసిస్టెంట్‌లతో కలిసి ఒక బృందంగా మూడు బృందాలను సిద్ధం చేసుకోవాలని వీరితో పాటు రోజులో ఒకసారి అయినా మండల స్థాయి అధికారులు, ప్రాసెసింగ్ కంపెనీల వద్దకు వెళ్లి వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలన్నారు. విధుల్లో ఉన్న వారు ప్రాసెసింగ్ కంపెనీకి తోతాపురి మామిడిని అందించిన రైతుల వారీ వివరాలు వారి ఆధార్, బ్యాంకు ఖాతా, ఫోన్ నెంబర్ వివరాలు పూర్తిగా నమోదు చేసుకోవాలన్నారు. ట్రేడర్లు, ఎఫ్‌టిఓ కలెక్షన్ సెంటర్‌లు, ర్యాంప్‌లు, మండీలు వద్ద నుండి రైతులు వచ్చినప్పటికీ వారి వివరాలను కూడా నమోదు చేయాలని తెలిపారు. మామిడి ధర నిలకడగా ఉంటుందని, పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోసి ప్రాసెసింగ్ కంపెనీ లకు తరలించాలనే విషయంపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ విషయంలో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అసిస్టెంట్లు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దీంతో పాటు వారి పరిధిలో ఉన్న తోతాపురి రకం మామిడి పంట దిగుబడి, ఏ రోజు ఎన్ని టన్నులు కోత కోస్తున్నారనే అంశాన్ని పూర్తిగా అంచనా వేసిన పక్షంలో రైతులను ఏ ప్రాసెసింగ్ కంపెనీలకు పంపాలనే విషయాన్ని అధికారులు నిర్ధారించుకునేందుకు అవకాశం ఉంటుందని, ఈ దిశగా కూడా అధికారులు పని చేయా లని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారు లను ఆదేశించారు. ఈ మామిడి సీజన్‌లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలో రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని ఈ నెల రోజులు రెవెన్యూ, ఉద్యాన, వ్యవసాయ శాఖలు సమన్వ యంతో పని చేయడం ద్వారా రైతులకు మరింత మేలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. ర్యాంప్‌లు, మండీలలో తూనికలు, కొలతల అధికారుల ద్వారా తూకాలను పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు, మధుసూదన్ రెడ్డి, దశరథ రామి రెడ్డి, రవిచంద్ర బాబు, డిఎస్ఓ శంకరన్, మార్కెటింగ్ ఏడీ పరమేశ్వరన్, తూనికలు, కొలతలు శాఖ ఏడీ స్వామి, పాల్గొన్నారు.

సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ఆరు టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

నలుగురు అరెస్ట్

అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం వాహనం

ప్రజాశక్తి - యాదమరి: ఆరు టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని యాదమరి పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఒరిగిపల్లి సమీపంలో చిత్తూరు -పలమనేరు హైవేలో యాదమరి పోలీసులు, యాదమర్రి తహశీల్దారు పార్థసారథి ఆధ్వర్యంలో, సుమారు ఆరు టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పలమనేరుకి చెందిన సద్దాం హుస్సేన్, అతని అనుచరులు కిషోర్ రెడ్డి, బలరాం రెడ్డి, దేవేంద్ర రెడ్డి, బైరెడ్డిపల్లి మండలానికి చెందినవారు. బంగారుపాళ్యానికి చెందిన మోతీష్ సుమారు ఆరు టన్నుల రేషన్ బియ్యాన్ని ఒక బొలెరో పికప్ వాహనం, టాటా ఫోర్ నాట్ సెవెన్ లలో లోడ్ చేసుకొని ఒక స్కూటీలో , అక్రమ రవాణా చేస్తుండగా ఐదుగురిలో సద్దాం హుస్సేన్ తప్ప, నలుగురిని అరెస్టు చేసి వారి దగ్గర నుండిపై వాహనాలలో రేషన్ బియ్యాన్ని , 78 వేల రూపాయల నగుదును స్వాధీన చేసుకున్నామని ఎస్ఐ ఈశ్వర్ యాదవ్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అధికారుల అదుపులో నిందితులు

ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు

అవినీతికి పాల్పడినట్లు గ్రామస్తుల ఫిర్యాదు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : ఎస్ఆర్ పురం మండలం ఎగువ కమ్మకండ్రిగ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ పై గతంలో ఉపాధి శ్రామికులు, గ్రామస్తులు అవినీతికి పాల్పడ్డాడని చేసిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ సుమిత్ కుమార్ అతనిపై విచారణకు ఆదేశించారు. అతనిపై చేసిన అభియోగాలు, విచారణలో ఆధారాలతో సహా నిరూపితమయ్యాయని ఎస్ఆర్‌పురం ఎంపీడీవో మోహన్‌మురళి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పూర్తిగా అంగవైకల్యం కలిగిన మంచానికే పరిమితమైన వారికి మస్టర్లు వేసి చెల్లింపులు చేసినట్లు విచారణలో తేలిందన్నారు. బినామీ పేర్లతో మస్టర్లు వేసి, డబ్బులు తీసుకున్నట్లు విచారణలో తేలింది. ఫీల్డ్ అసిస్టెంట్ తన విధులను నిర్లక్ష్యం చేయడం, కూలీలకు పని డిమాండ్లు నమోదు చేయడంలో విఫలమయ్యారు. జనవరి 2025లో శూన్య పని దినాలు నమోదు చేయడం, కూలీలకు పని కల్పించడంలో విఫలం కావడం, క్షేత్ర సహాయకులు, ఉపాధి శ్రామికులు పని కల్పించమని కోరగా అవమానిస్తూ అసభ్యకరంగా దూషిస్తూ ప్రవర్తిస్తున్నారు. ఇతనికి సంబంధించిన బంధువులకు, వారి పేర్లతో బినామీ మస్టర్లు వేసి అక్రమాలకు పాల్పడుతున్నారని విచారణలో తేలిందన్నారు. వెంకటేష్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎగువు కమ్మకండిగా గ్రామపంచాయతీ ఎస్ఆర్ పురం మండలం వారిపై మోపిన అభియోగాలు వాస్తవమని విచారణలో నిర్ధారించడంతో మానవ వనరుల విధానం నిబంధన 13 ప్రకారం ఒప్పంద ఉద్యోగం నుండి శాశ్వతంగా విధుల నుండి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎగు కమ్మ కండ్రిగ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్‌ని శుక్రవారం నుండి శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించినట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఆర్‌పురం మండలంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హెచ్చరించారు.

బక్రీద్‌ను సుఖ శాంతులతో జరుపుకోవాలి:ఎస్‌పి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు సుఖ శాంతులతో జరుపుకోవాలని చిత్తూరు ఎస్‌పి మణికంఠ చందోలు శుక్రవారం పేర్కొన్నారు. ఎస్‌పి ఆదేశంతో జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమైనది. ప్రత్యేకంగా గత కొన్ని రోజులుగా ముందస్తు భద్రత చర్యల భాగంగా మసీదుల వద్ద, ముస్లిం ప్రజలు నివసిస్తున్న ప్రదేశాలలో మత పెద్దలతో పోలీసు అధికారులు సమావేశాలు నిర్వహించి బక్రీద్ సందర్భంగా ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ప్రార్థన సమయంలో, ఇతర కార్యక్రమాలు నిర్వహించినప్పుడు ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. అమలులో ఉన్న చట్ట ప్రకారం గోవులను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి తరలిస్తున్న సందర్భాలలో తగిన పత్రాలను వుంచుకోవాలని సూచించారు. శాంతి భద్రతల సమస్యలు, మత సంఘర్షణలను ఉత్పన్నం అయ్యే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదన్నారు. అలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషియల్ మీడియాలో మత సంఘర్షణలు తలెత్తే పోస్టులు పెట్టకూడదని సూచించారు. పుకార్లను నమ్మవద్దని, అపోహలు, వదంతులను నమ్మి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయకూడదన్నారు. ఎక్కడైనా ఏదైనా అసాంఘిక, అనైతిక కార్యక్రమాలు చోటుచేసుకుంటే డయల్ 112 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005 కి తెలపాలని కోరారు. ప్రశాంత వాతావరణం పెంపొందించటంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందిస్తున్న ఎమ్మెల్యే

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరపాల సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు మూడు జతల దుస్తులను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్ అముద అందించారు. శుక్రవారం సాయంత్రం కట్టమంచి లోని మామిడికాయల యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా నగరపాల సంస్థ పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్‌గా మహిళా కార్మికులకు మూడు చీరలు, పురుషులకు యూనిఫామ్, దుస్తులు టవల్స్, యాప్రాన్స్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సౌకర్యాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నగరంలో పారిశుధ్యం మరింత మెరుగ్గా ఉంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చంద్ర ప్రకాష్, ఎంహెచ్వో డా లోకేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మధు, శ్రీవాణి విద్యా సంస్థలకు ప్రతిభ అవార్డు

ప్రజాశక్తి- గంగవరం: ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ప్రతిభ అవార్డులకు మధు, శ్రీవాణి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన ముగ్గురు ఎంపికయ్యారని ఆ కళాశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో బైపిసికి చెందిన ఎస్ అల్బిన్ వెయ్యి మార్కులకు 989 మార్కులు, ఎంపిసికి చెందిన మోక్షజ్ఞ వెయ్యికి 983 మార్కులు, సిఈసికి చెందిన విద్యార్థి వెయ్యి మార్కులకు 970 మార్కులు సాధించారు. వీరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలో ప్రతిభ అవార్డును అందించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సిపి శ్రీవాణి, అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.



తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

ఆయకట్టు కాలువలు పరిరక్షించండి

ప్రజాశక్తి -పూతలపట్టు: వ్యవసాయ భూములకు సాగు నీరు అందిస్తున్న ఆయకట్టు కాలువలను పరిరక్షించాలని తహశీల్దారు రమేష్ బాబుకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. మండల కేంద్రంలోని శివాలయం వెనుక ఉన్న ఆయకట్టు కాలువ పూర్తిగా ఆక్రమణకు గురి అయ్యిందని, తాము మునీశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రహదారి ఆక్రమణలో ఉందని ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు తహశీల్దారుకు విన్నవించారు. ఆక్రమణల భూములను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. స్పందించిన తహశీల్దారు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -పలమనేరు : పలమనేరు డిపోలో ఆర్‌టిసి కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, టెండర్ ప్రకారం జీతాలు, పండగలకు సెలవులు, మెటర్నటీతో కూడిన సెలవులు, కనీస వేతనం రూ.26 వేలు, జాబ్ సెక్యూరిటీ కల్పించాలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు గిరిధర్ గుప్తా కార్మికులతో కలసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన డిపో మేనేజరు త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శారదమ్మ, బుజ్జమ్మ, గాయత్రి పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో ఆర్‌టిసి డిఎంకు వినతి

ప్రజా వినతులు సకాలంలో పరిష్కరించాలి: కమిషనర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో అందిన ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్ లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. నీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలన్నారు. మిగిలిన శాఖలకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారులకు పంపించారు. వినతులను సంబంధిత శాఖల అధికారులు వేగంగా క్షేత్ర స్థాయిలో విచారించి, పరిష్కరించి, నివేదికలు సమర్పించాలన్నారు. శుక్రవారం కార్యక్రమంలో మొత్తం 32 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టరు లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, గుడిపాల తహశీల్దారు జయంతి, చిత్తూరు రూరల్ ఎంపీడీవో శ్రీనివాసులు, ఈడీటీ హిమగిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ పి నరసింహ ప్రసాద్

ముగ్గురుకి నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్

ప్రజాశక్తి - యాదమరి: నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్‌షిప్‌కు మండలంలోని కె గొల్లపల్లె హైస్కూలు నుంచి జి ప్రదీప్, డికెచెరువు హైస్కూకు చెందిన సిపి త్రిష , వరగపల్లె హైస్కూలు వేదవ్యాస్‌లు ఎన్‌యంయంయస్ పరీక్షలో ఈ విద్యార్థులు ఎంపికై మండలానికి మంచి పేరు తీసుకొచ్చారు. ఈ స్కాలర్‌షిప్ కింద ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు వస్తుంది. విద్యార్థులు 9,10వ తరగతులకు ఇంటర్ రెండు సంవత్సరాల వరకు వస్తుంది. త్రిషకు జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు రావడం విశేషం. ఇది పిల్లల ప్రజ్ఞా, ప్రతిభ నేషనల్ మెరిట్ మిన్స్ పరీక్షలో ఉత్తీర్ణతపై ఆధారపడి ఉంటుంది. ఈ విద్యార్థుల ఎంపిక పట్ల మండల విద్యాశాఖ అధికారులు రుక్మణిమ్మ, ప్రసాద్ హెచ్ఎం లలిత, రవీంద్ర రెడ్డి, రమాబాయి, పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ కె కనకాచారి, జిల్లా మహిళ వైస్ ప్రసిడెంట్ హిమబిందు హర్షం వ్యక్తం చేశారు. వీరిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న జి భారతి, రవీంద్ర, షహనజ్‌లను అభినందించారు.

త్రిషకు మూడవ స్థానం

యాదమరి: యాదమరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డికె చెరువులో 8వ తరగతి చదువుతున్న సిపి త్రిష ఎన్ఎన్ఎంఎస్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించింది. జిల్లాలో మారుమూల అటవీ ప్రాంతాల్లో ఒక్కటైన డీకే చెరువు పాఠశాలలో చదివిన త్రిష సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలోనూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఈ పాఠశాల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారు. గత పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన భూమికను, ఎన్ఎంఎస్ స్థాయిలో తృతీయ స్థానం సాధించిన త్రిషనును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన ప్రదీప్, వేదవ్యాస్, త్రిష

వైద్యాధికారి తనిఖీ

ప్రజాశక్తి - యాదమరి: పెరియంబడి హరిజనవాడను వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ శుక్రవారం తనిఖీ చేశాను. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెరియంబడి హరిజనవాడలో పలువురు గురువారం వాంతులు, విరోచనాలకు గురై యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నారు. దీనిపై స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ శుక్రవారం పెరియంబడిలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టారు. ఈ సర్వేను యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ వేసవికాలం ఎండలు అధికంగా ఉండడంతో ఆహార నియమాలు పాటించాలని చెడిపోయిన ఆహారం తినడం వల్లే గ్రామంలో పలువురికి వాంతులు, విరోచనాలు అయినట్లు ఆయన తెలిపారు. ఏరోజుకారోజు వండుకొని ఆహారాన్ని భుజించాలని మాంసాహారం నిల్వ ఉంచి రెండు రోజుల తర్వాత భుజిస్తే అది జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపి ఇలా వాంతులు, విరోచనాలు అవుతాయని డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ ప్రజలకు వివరించారు. నిల్వ ఉంచిన ఆహారం బాగుందా? లేదా చూసి తినాలన్నారు. చెడిపోయిందని తెలిస్తే వాటిని పారవేయాలన్నారు. గ్రామ పరిధిలో సిహెచ్ లక్ష్మీనారాయణ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్

చిన్నారుల ఈత సరదా

ప్రజాశక్తి -సోమల: గత నాలుగు రోజులుగా మండలంలో ఎండ తీవ్రత అధికంగా వుంది. ఉదయం ఐదు గంటల 30 నిమిషాల నుండి సూర్య కిరణాలు తీవ్రంగా ఉంటూ ఎండ తీవ్రత అధికమై వేడిగా వుండడం వల్ల ప్రజలు ఉక్కపోతకు గురవుతున్నారు. దీంతో చాలామంది చిన్నారులు తమ పెద్దలతో కలిసి చెరువులు , బావుల వద్దకు వెళ్లి సరదాగా ఈత కొడుతూ ఆనందిస్తున్నారు. చిన్నారుల తండ్రులు కూడా తమ పిల్లలకు ఈత నేర్పిస్తూ తాము ఈత కొడుతూ ఎండ వేడి నుండి ఉపశమనం పొందుతున్నారు.

పెద్దల పర్యవేక్షణలో ఈత నేర్చుకుంటున్న చిన్నారులు

అధికారులు సమయపాలన పాటించరా..?

- ఎంపీపీ ఆమోదం లేకుండా అర్హుల గుర్తింపు
- గోకులం షెడ్లు అర్హులకు అందలేదు..
- మండల సమావేశంలో ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి -కార్వేటినగరం: 'మూడు నెలలకు ఒక్కసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు తెలిపే సమస్యలు పరిష్కరించడానికి సమయం లేదా..? ఇలాంటివి ఇకపై పునరావృతం కాకూడదు..' అంటూ ఎంపీపీ లతాబాలాజీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ లతాబాలాజీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, మూడు నెలల క్రితం చెప్పిన సమస్యను పరిష్కరించ క పోవడం శోచనీయమన్నారు. అధికారులు విధి నిర్వాహణలోనే కాక సమావేశాలకు హాజరు కావడంలో సమయ పాలన పాటించడం లేదన్నారు. సమావేశానికి హాజరు కానీ శాఖల అధికారులకు మెమో ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. మండలంలో ఎంపీపీ ఆమోదం లేకుండా సంక్షేమ పథకాల పంపిణీలో అర్హులను గుర్తించడం దారుణమని, గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువులు లేని వారికి గోకులం షెడ్లు మంజూరు చేశారని, ఎనిమిది అవులున్న తనకు గోకులం షెడ్డు మంజూరు కాలేదని, ఎండైనా, వానైన రోడ్లపై ఉంటున్నాయని, అర్హులను గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారని కొల్లాగుంట ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. బట్టువారిపల్లి గ్రామంలో బోర్లలో కలుషిత నీరు వస్తున్నాయని ఆరు నెలలు క్రితం చెప్పినా సంబంధిత అధికారులు స్పందించడం లేదని, గ్రామస్తులు రోగాల బారీన పడుతున్నారని మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కృష్ణాపురం జలాశయం వద్ద పాతవస్తువులు చోరీకి గురవుతు న్నాయని, వాచ్‌మ్యాన్లను ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ ఏఈ రవిప్రకాష్ కోరారు. దుస్థితికి చేరుకున్న బస్సు షెల్టర్లకు రంగులు వేయించాలని కార్వేటినగరం సర్పంచ్ ధనంజయ వర్మ కోరారు. విద్యుత్ కోతలు ఎక్కువగా వున్నాయని విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండటం లేదని, విద్యుత్ కోత కారణంగా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిందని కొటార్వేడు సర్పంచ్ షీలారాణి, ఎంపీటీసీ విజయ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు త్యాగరాజు, ఎంఈవో విజయకుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి లతా బాలాజీ

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-సోమల: సోమల మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే నిర్వాహకులు నాణ్యత ప్రమాణా లను, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎంఈఓ శివ రత్నమ్మ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీ నిర్వాహకులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ నిర్వహిం చారు. ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి పిల్లలకు అందజేస్తున్నారని ప్రభుత్వ ఆశ యాన్ని నెరవేర్చే క్రమంలో భోజన తయారీ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ చిన్నారులకు వడ్డించాలని డిఆర్‌పి జయలక్ష్మి కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది సోమశేఖర్, అస్లాం, సుమన్, మధ్యాహ్న భోజన తయారీ నిర్వాహకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఈవో శివరత్నమ్మ

మహాభారత తిరునాళ్లకు ధ్వజారోహణం

ప్రజాశక్తి -వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం మహా భారతం, తిరునాళ్ళ శుక్రవారం ప్రారంభించారు. ధ్వజా రోహణం సందర్భం గా ఆలయ అర్చకులు, స్థానికులతో కలిసి ధ్వజ స్తంభానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పెద్ద పోలుసేను గ్రామానికి చెందిన పాపిరెడ్డి కుమారులు, బండి మోహన్ రెడ్డి, బండి హేమ సుందర్ రెడ్డి సహయంతో నిర్వహించారు. భాగవతారిణి పి రాజిరెడ్డి హరికథను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పెద్దపోలుసేను గ్రామస్తులు, పరిసర ప్రాంతాల 47 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలు, కోలాటాలతో ఆ గ్రామం నుంచి తొలి పూజ కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహించారు.

ధ్వజారోహణం నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయానికి విరాళం అందిస్తున్న నాయకులు

గుడికి విరాళం

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలంలోని పెరుమాలపల్లిలోని కోదండ రామ స్వామి ఆల యంలో నిర్వ హిస్తున్న సం ప్రోక్షణ మహా కుంభా భిషేక మహో త్సవానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే డాక్టరు వియం థామస్ హాజరయ్యారు. శుక్రవారం రూ.10 వేల116 నగదును వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌ఛార్జి, మాజీ టిడిపి మండల అధ్యక్షులు, స్థానిక మాజీ ఎంపిటీసీ మోహన్ మురళి. ఆలయ ధర్మకర్త వద్ద అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి రూ.10,116 కార్యకర్తలతో కలిసి ఆలయ ధర్మకర్త వద్ద అందించారు.

రిజిస్ట్రేషన్లను వేగవంతం చేయండి: ఎంపీడీవో

ప్రజాశక్తి-సోమల: సోమల మండలంలోని సచివాలయాల పరిధిలో యోగాంధ్ర రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఎంపీడీవో నారాయణ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక్కో పంచాయతీ పరిధిలో వారికి కేటాయించిన రిజిస్ట్రేషన్ లను పూర్తి చేసి ఎంపిక చేసిన వారికి యోగాలో ఆసనాలను శిక్షణ ఇప్పించి ఈనెల తొమ్మిదవ తేదీ బోయకొండలో నిర్వహించే సామూహిక యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధం చేయాలని సూచించారు. యోగా మానవ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం అని వెలుగు ఏపిఎం శివ అన్నారు. మండల కేంద్రం సమావేశపు మందిరంలో మహిళా సంఘాల సభ్యులకు, సంఘమిత్రలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

10న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : కుప్పం మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 10వ తేదీ మంగళవారం నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈనెల 10వ తేదీ ఉదయం 10.30 గంటలకు కుప్పం పట్టణంలోని మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ, మండల ప్రాదేశిక సభ్యులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు తమ పరిధిలో జరిగిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

బకాసుర వధ హరికథ గానం చేస్తున్న భాగవతారిణి

అలరించిన బకాసుర వధ

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : మండలంలోని ఎస్ఆర్ పురం గ్రామ పంచాయతీ మండల కేంద్రమైన ఎస్ఆర్ పురంలో ద్రౌపదీ సమేత ధర్మరాజు మహాభారత యజ్ఞంలో భాగంగా శుక్రవారం పాండవుల బకాసుర వధ హరికథ గానం భక్తులను అలరించింది. భాగవతారిణి డాక్టర్ విజయ కుమారి బకాసుర వధ గురించి వివరించారు. భక్తులు ద్రౌపది అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వేణు నాయుడు, స్థానిక సర్పంచ్ హరిత కుప్పయ్య, రాజశేఖర్ నాయుడు, నారాయణస్వామి నాయుడు ఎత్తు రాజుల నాయుడు, కేశవులునాయుడు, సుదర్శన్ నాయుడు, సుబ్రహ్మణ నాయుడు, మాధవ నాయుడు, బ్రహ్మానాయుడు, గోవర్ధన్ మందడి, మోహన్ నాయుడు పాల్గొన్నారు.

కైలాస ధామం ప్రారంభం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ 40వ వార్డు పరిధిలో నూతనంగా అభివృద్ధి చేసిన కైలాస ధామం శ్మశాన వాటికను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, అమరరాజా సంస్థల ఛైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు శుక్రవారం ప్రారంభించారు. కైలాసధామంలో గ్యాస్ ఆధారిత క్రిమిటోరియం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రూ.40 లక్షలు విరాళంగా అందించారు. నగరపాలక సంస్థ, చిత్తూరు లయన్స్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, పలువురు ప్రముఖులు అందించిన విరాళాలతో ప్రజలకు ఉపయోగపరంగా ఆధునిక హంగులతో శ్మశాన వాటికను తీర్చిదిద్దారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ప్రముఖులు సౌమ్య, మాజీ ఎమ్మెల్యేలు ఎ.ఎస్ మనోహర్, గాంధీ, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ఇతర ప్రముఖులు, నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రైతుల క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా రైతుల నుంచి మామిడి కొనుగోళ్లకే అధిక ప్రాధాన్యత
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని, రైతుల క్షేమాన్ని దృష్టిలో వుంచుకుని న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులు,టిడిపి నాయకులతో కలిసి చిత్తూరు కట్టమంచిలోని మామిడి కాయల యార్డును పరిశీలించారు. మామిడి కాయల దిగుబడి, జరుగుతున్న వ్యాపారం, రోజుకు ఎంత మామిడి యార్డుకు వస్తుందనే విషయాలపై రైతులు, వ్యాపారస్తులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే, తెదేపా నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అంశంపై.. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్..కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే కె మురళీమోహన్‌తో కలిసి పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, రైతులతో సుదీర్ఘ చర్చలు జరిపి.. రైతులకు గిట్టుబాటు ధర అయ్యేలా ప్రభుత్వానికి నివేదిక సమర్పించామన్నారు. రైతు బిడ్డగా, రైతుల కష్టం తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు మామిడి రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో తోతాపురి మామిడి కిలో రూ.8 పరిశ్రమల వాళ్ల కొనుగోలు చేయాలని, రూ.4 ప్రభుత్వ రాయితీ కలిపి రూ.12 అందించేలా నిర్ణయించారని, ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రకటన చేశారని, ఉత్తర్వులు త్వరలో విడుదలవుతాయన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు విడుదలైనప్పటి నుంచి పరిశ్రమలు ప్రభుత్వం నిర్దేశించిన ధరకే రైతుల నుంచి కొనుగోలు చేయాలని, వ్యవసాయ శాఖ ద్వారా రైతుకు పర్మిట్లు జారీ చేస్తున్నట్లు చెప్పారు. పర్మిట్లు పొందిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రాయితీ సొమ్మును జమ చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు జిల్లాలోని రైతుల నుంచే అధికంగా కొనుగోలు చేయాలన్నారు. నిర్ణయించిన గిట్టుబాటు ధర, ఇతర నిబంధనలను అతిక్రమించిన పరిశ్రమలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లోనే మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించామని, ఈ విషయంలో ముఖ్యమంత్రి కి, వ్యవసాయ శాఖ మంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, టిడిపి నాయకులు చంద్రప్రకాష్, సురేంద్ర కుమార్, కాజూరు బాలాజీ, కోదండ యాదవ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మ్యాంగో యార్డును పరిశీలిస్తున్న నాయకులు

బోడిరెడ్డి పెద్దబ్బరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న నారాయణస్వామి

వైసిపి నాయకుడి తండ్రి మృతి

ప్రజాశక్తి -వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ బూత్ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణరెడ్డి తండ్రి బోడిరెడ్డి పెద్దబ్బరెడ్డి మృతి చెందారు. మాజీ డిప్యూటీ సీఎం, రాష్ట్ర వైసిపి అడ్వైజర్ కమిటీ సభ్యులు కె నారాయణస్వామి ఆయన భౌతిక కాయానికి శుక్రవారం పూలమాలవేసి నివాళులు అర్పించారు. అఖిలపక్ష నాయకులు పెద్దబ్బరెడ్డికి నివాళులర్పించారు. అతని కుమారునికి ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: మండల కేంద్రంలో గ్రంథాలయంలో విద్యార్థినివిద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు ముగిశాయి. శుక్రవారం కార్యాలయంలో శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేస్తారని ఉద్దేశంతో గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ శిక్షణకు హాజరై పలు అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. శిక్షణ తరగతులలో శిక్షణ అందించిన విశ్రాంతి ఉపాధ్యాయులు జోహార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధనంజయరాజు, సిఆర్‌పి సుశీల, వెంకటేష్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

టీబీపై అవగాహన

జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ వెంకటప్రసాద్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు: మండలంలోని కొట్రకోన, ముక్కళత్తూరు, అగరమంగళం గ్రామాల్లో టీబీ వ్యాధి పై జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటప్రసాద్ అవగాహన కల్పించారు. టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి గల్ల పరీక్ష, ఎక్స్‌రే తీసుకోవాలని అన్నారు. షుగర్ వ్యాధి ఉన్నవారు కూడా గల్ల పరీక్ష, ఎక్స్‌రే తీసుకోవాలని, టీబీ ఉన్నవారికి ప్రభుత్వాసుపత్రి ద్వారా మందులు ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రవీణ్, గురుప్రకాష్, సిహెచ్ఓ శ్రీనివాసులు, శైల , ధర్మేంద్ర, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వైసిపి హయాంలోనే అభివృద్ధి పనులు

-గోకులం షెడ్ల పంపిణీలో అవకతవకలు - భవన ప్రారంభోత్సవంలో ఎంపీపీ లతాబాలాజీ

ప్రజాశక్తి -కార్వేటినగరం: వైసిపి హయాంలోనే అభివృద్ధి పనులు బాగా సాగాయని, ప్రస్తుత గోకులం షెడ్ల పంపిణీలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ఎంపిపి లతా బాలాజీ అన్నారు. రూ.30 లక్షలతో నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనంలో ఎంపీపీ గదిని ఎంపీడీవో చంద్రమౌళితో కలసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతాబాలాజీ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలోనే అన్ని రకాల అభివృద్ధి పనులు సాగాయన్నారు. రాజకీయాలకు అతీతంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలు అందించారన్నారు. ఆయన పాలనలో ప్రతి ఇంటికీ రూ. లక్ష నుంచి సుమారు రూ.8 లక్షల వరకు ప్రతి కుటుంబం లబ్ధిపొందిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం టీడీపీ కార్యకర్తలకు మాత్రమే ప్రజా ధనాన్ని దోచిపెడుతోందని విమర్శించారు. ఆకలితో అలమటిస్తున్న పేద ప్రజలను విస్మరిస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మీన మేషాలు లెక్కిస్తోందన్నారు. ప్రజలు నేడు సంక్షేమ పథకాలు అందక అసంతృప్తితో ఉన్నారన్నారు. అధికారం చేపట్టి కూటమి ప్రభుత్వానికి ఒక్క సంవత్సర కాలం కావస్తున్నా ఒక్క పథకం అందించక పోవడం దారుణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి బాలాజీ, వైస్ ఎంపీపీలు కార్తిన్‌రెడ్డి, మణెమ్మ, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ఎంపీటీసీలు దేశమ్మ, మురగయ్య, శ్రీనివాసులు రెడ్డి లక్ష్మమ్మ విజయ, స్థానిక సర్పంచ్ ధనం జయ వర్మ, శేషాద్రి. షీలారాణి, మునికృష్ణ, నందగోపాల్, ప్రేమనాదరెడ్డి, లోకనాధనాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఎంపిపి గదిని ప్రారంభిస్తున్న ఎంపిపి లతాబాలాజీ

నాణ్యమైన భోజనం అందించాలి: ఎంఈవో

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులతో ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేయాలని తక్కువ ఖర్చుతో నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు వంట కార్మికులు పాల్గొన్నారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -కార్వేటినగరం: రైతులందరూ తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని పంట మార్పిడి, మిశ్రమ పంటవేసి అధిక ఆదాయం పొందాలని ఎమ్మెల్యే డాక్టరు వియం థామస్ పేర్కొన్నారు. రాస్ కెవికె ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శుక్రవారం కార్వేటినగరం మండలంలోని ఆర్కేవిబి పేట, అన్నూరు, యన్ఆర్ కండ్రిగ గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టరు వియం థామస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తప్పని సరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని పంట మార్పిడి, మిశ్రమ పంట వేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు. సమగ్ర వ్యవసాయం చేస్తూ సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు, ఐసీఏఆర్ సీనియర్ శాస్త్రవేత్త భరత్ కుమార్, డి ఆర్ సి ఏడీఏ నాగ పద్మిని, వ్యవసాయ అధికారి హేమ, పశువైద్యాధికారి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టరు వాసు, పశు వైద్య శాస్త్రవేత్త డి అనూష , గ్రామ సహాయక వ్యవసాయ అధికారులు సర్పంచ్ పాల్గొని రైతులకు రానున్న ఖరీఫ్ లో సాగు చేసే పంటలలో అధిక దిగుబడినిచ్చే రకాలు, ప్రధాన పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్ష ప్రాముఖ్యత, భూసార పరీక్ష పత్ర వినియోగం, వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం, పశుపోషణ, యాజమాన్యం, వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం మొదలైన అంశాల గురించి అవగాహన కల్పించి, రైతు శాస్త్రవేత్తల చర్చా కార్యక్రమం నిర్వహించామని రాస్ కెవికె ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా. శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతులమీదుగా రైతులకు వేరుశనగ విత్తనాలు, పవర్ స్ప్రేయర్స్, బ్యాటరీ స్ప్రేయర్, పచ్చి రొట్టె ఎరువులు, గడ్డి విత్తనాలు రైతులకు అందించారు. ఈ కార్యక్రమం లోమాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, చిత్తూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు నాగేశ్వర్ రాజు, మండల టిడిపి అధ్యక్షుడు చెంగల్రాయుల యాదవ్, మాజీ ఎంపిపి జనార్ధన్ రాజు, మాజీ ఎంపిటిసి దామోదరన్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రాంబాబు రెడ్డి, కృష్ణాపురం ప్రాజెక్ట్ అధ్యక్షులు ముని కృష్ణయ్య, తహశీల్దార్ నాగరాజు, ఇతర నాయకులు, వ్యవసాయ అనుబంధ అధికారులు పాల్గొన్నారు.

బాలుర మృతికి ఎంపీ సంతాపం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: చిత్తూరు పార్లమెంటు పరిధిలోని వి కోట మండలం కృష్ణాపురం పంచాయతీ మోట్లపల్లికి చెందిన ముగ్గురు బాలురు చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందడం చాలా బాధాకరమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఎంపీ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మోట్లపల్లికి చెందిన కుషాల్, నిఖిల్, జగన్ లు సరదాగా ఈతకెళ్లి మృతి చెందిన విషయం స్థానిక టీడీపీ నేతల ద్వారా తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధితులకు అండగా ఉండాలని నాయకులకు ఆయన సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబీకులకు తన సంతాపం తెలిపారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎంపీ సూచించారు.

కలిసికట్టుగా పనిచేద్దాం.. అభివృద్ధి సాధిద్దాం..

ప్రజాశక్తి -వెదురుకుప్పం: అధికారులు అందరూ కలిసి కట్టుగా పనిచేసి మండల అభివృద్ధిని సాధిస్తామని ఎంపిపి బండి నాగరాణి పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీడీవో పురుషోత్తం ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భం గా ఎంపీపీ బండి నాగరాణి మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసే మండలాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దామని స్థానిక ఎంపీటీసీలను ప్రజాప్రతినిధులను కోరారు. మండలం అభివృద్ధి చెందినప్పుడే మన రాజకీయ జీవితాలకు ఒక గుర్తింపు ఉంటుందని పలికారు. వ్యవసాయ అధికారులు ఈ ఖరీఫ్ సీజన్లో అర్హులైన ప్రతి ఒక్క రైతుకు వేరుశనగ విత్తనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దారు బాబు, జడ్పిటిసి సుకుమార్, , ఎంపీటీసీలు, స్థానిక సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి బండి నాగరాణి

సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - తవణంపల్లి: ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజల మాటను గౌరవించేలా ప్రభుత్వం పని చేస్తోందని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, సరకల్లు బీసీకాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే మురళీమోహన్ ప్రారంభించారు. శుక్రవారం సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో భాగంగా బీసీ కాలనీకి చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌కు, పలమనేరు ఎమ్మెల్యే యన్ అమరనాథ్‌రెడ్డికి స్థానిక నాయకులు పూలమాలలు, దుశ్శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. సరకల్లు బీసీ కాలనీ నుండి శ్మశానవాటిక వరకూ రూ.13 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమైన ఎమ్మెల్యే మురళీమోహన్ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి యువరాజు నాయుడు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, తవణంపల్లి మండల టిడిపి అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్ నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాలెం మండల అధ్యక్షులు ఎన్.పి. ధరణి నాయుడు, బంగారుపాలెం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, తవణంపల్లి క్లస్టర్ ఇన్‌చార్జ్ సునీల్ చౌదరి, యాదమరి క్లస్టర్ ఇంచార్జ్ చిత్రానాయుడు, ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు, మాజీ జెడ్పిటిసి లతా బాబు నాయుడు, కాణిపాకం మాజీ ఆలయ చైర్మన్ మణి నాయుడు, మాజీ పూతలపట్టు మండల అధ్యక్షులు చంద్రమౌళి, టిడిపి సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి

కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు రాజ్ కుమార్

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కుప్పం నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు రాజకుమార్ కోరారు. కుప్పం పట్టణ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మురుగేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పట్టణ పరిధిలోని డీకే పల్లి ప్రాంతంలోని మాదిగ సోదరులతో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ జయప్రదం కోసం గ్రామ స్థాయిలో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ, సమ సమసమాజ స్థాపన కోసం స్వాతంత్ర అనంతరం భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవడం కోసం, వాటిని అమలు పరచడం కోసం సామాజిక శక్తిగా ఎదుగుతున్న సందర్భంలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకుల్ని ఎన్నుకోవడం నెలరోజుల సమయంలో పూర్తి చేస్తారన్నారు. నేడు ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పాపన్న, శాంతిపురం మండల అధ్యక్షులు రవీంద్ర, స్థానికులు ఎర్రప్ప, రామప్ప, నాగప్ప, కదిరప్ప, గురుమూర్తి, షణ్ముగం, వెంకటేష్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

పాల వ్యాన్ ఢీ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -పూతలపట్టు: పాలవైన్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం అర్ధరాత్రి మండలంలోని ఎం బండపల్లి వద్ద చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు రోడ్డుపై నడిచి వెళుతున్న రామలింగయ్య (60)ను పూతలపట్టు నుంచి చిత్తూరు వైపు వెళుతున్న పాల వ్యాన్ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ మేరకు పూతలపట్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు: కమిషనర్

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పట్టణంలో ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్ వి రమణా రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కోరారు. అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా ఉత్తర్వుల మేరకు జంతు సంరక్షణ చట్టాన్ని గౌరవించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలోగాని, మురికి నీటి కాలువలలో కానీ జంతు వ్యర్థాలను వేయకూడదని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కంపోస్టు యార్డును పరిశీలిస్తున్న కమిషనర్ రమణారెడ్డి

కంపోస్ట్ యార్డ్ పరిశీలన

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పురపాలక సంఘానికి సంబంధించిన గొబ్బిళ్ల కోటూరులో వున్న కంపోస్ట్ యార్డ్‌ను మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. కంపోస్ట్ యార్డులోని ఘన వ్యర్థ, తడి వ్యర్థాల నిర్వహణను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కంపోస్ట్ యార్డులోని వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు జిగ్మా గ్లోబర్ ఎన్‌విరాన్ సొల్యూషన్ ప్రైవేటు లిమిటెడ్ యంత్రాల సామర్థ్యాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పలమనేరు పురపాలక సంఘ కార్యాలయం నుండి ఈ నెల 9వ తేదీ ఉదయం 9 గంటలకు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆధ్వర్యంలో 'యోగా అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి వార్డు సచివాలయ పరిధిలో 'యోగ అవగాహన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించనున్నారని అందరూ హాజరు కావాలని కమిషనర్ కోరారు.

ఆదర్శ పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి నోటిఫికేషన్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండలంలోని కమ్మనపల్లి ఉన్న ఏపీ ఆదర్శ పాఠశాలలో 7,8, 9 వ తరగతులలో మిగులు సీట్లకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరడానికి నోటిఫికేషన్ వెలువడింది. ఆసక్తిగల విద్యార్థినివిద్యార్థులు ఈ నెల 5వ తేదీ నుండి ఈ నెల 20వ తేదీ వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ఒక ప్రకటనలో ప్రిన్సిపాల్ అనిత శుక్రవారం కోరారు. 7, 8, 9 తరగతులకు జూన్ 24 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని, మార్కుల ఆధారంగా విద్యార్థుల ఎంపిక వుంటుందన్నారు. మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టరు టిఎస్ అనిత (8247273848) నెంబరును సంప్రదించాలన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపు 5 నుండి 20 వ తేదీ ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ, 10 నుండి 20 వ తేదీ దరఖాస్తుల ముగింపు, : 20 దరఖాస్తుల జాబితా ప్రచురణ, 23 వ తేదీ ప్రవేశ పరీక్ష, మెరిట్‌లిస్ట్ తయారీ, 24 వ తేదీ ఎంపిక జాబితా ప్రకటన డిఇఓ ద్వారా) 25 వ తేదీ, ధృవపత్రాల పరిశీలన వుంటుందన్నారు. ప్రవేశం 26 వ తేదీ ప్రవేశ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 29వ తేది ప్రకారం ప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆన్‌లైను దరఖాస్తు తప్పనిసరి అని, దరఖాస్తు లేకుండా ప్రవేశాలు లేవని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు సందేహాలు వుంటే తమను 8247273848 ఫోనునెంబరును సంప్రదించాలని కోరారు.

సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: టిడిపి నేత, మాజీ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ యాదవ్ రైతులకు సబ్సిడీ విత్తనాలు శుక్రవారం పంపిణీ చేశారు. నేల్లేపల్లి పంచాయతీలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య, మాజీ సర్పంచ్ పుష్పరాజ్, టిడిపి నాయకులు దేవరాజు నాయుడు, హార్టికల్చర్ అసిస్టెంట్ కవిత, పంచాయతీ కార్యదర్శి మనజ్, తులసి సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

సోమల: సోమల మండలంలో ప్రభుత్వం సబ్సిడీతో పంపిణీ చేసిన వేరుశనగ విత్తనాలు తీసుకున్న రైతులు విత్తన శుద్ధి చేసి కచ్చితంగా తమ పంటచేలాల్లో విత్తనాలు మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ కోరారు. ఆవులపల్లి, పెద్ద ఉప్పరపల్లి, కందూరు రైతు సేవ కేంద్రం వద్ద రాయితీ వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ ఇప్పటివరకు 300 రిజిస్ట్రేషన్లు పూర్తి చేశామని, 60 మందికి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కుప్పం రూరల్ : కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ రైతు సేవా కేంద్రంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి చేతుల మీదగా వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కొరకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, క్లస్టర్ ఇంచార్జి మహేంద్ర బాబు, మండలం రైతు అధ్యక్షులు రాజా, పంచాయతీ రైతు అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు తిమ్మప్ప, పార్టీ అధ్యక్షులు బీరప్ప, మునిరత్నం, బూత్ ఇంచార్జి లు రామప్ప, బాలు, వెంకటాచలం, మాదేశ్, ఎంపీపీ పాఠశాల చైర్మన్ చంద్రబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయసుధ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **DARUVURU KARUNA** (Old Name), W/o **D.CHINNI KRISHNAMA NAIDU**, residing at D.No.2-175, Diguva Thadakara Village & Post, Thavanampalle Mandal, Chittoor Dist, AP hereby declare that I have changed my name as **DHARURU KARUNA** (New Name) for all future purposes.